భక్తి ఉద్యమం..సామాన్యుల ముంగిట సాహిత్యం

6. గుజరాతీ :

క్రీ.శ. 13-15 శతాబ్దాల మధ్య మొదటి దశగా గుర్తించారు. ఇందులో ప్రధానంగా రెండు కావ్యరీతులు కన్పిస్తాయి. ప్రబంధం (కథాకథన శైలి), ముక్త(ఖండ కావ్యాలు). ప్రబంధం కథా కథనశైలిలో శ్రీధరుడు, భీముడు ప్రసిద్ధులు. ఖండకావ్య రచనలో రాజశేఖరుడు, జయశేఖ రుడు, సోమసుందరుడు ఖ్యాతి పొందారు. గుజరాతీ సాహిత్యంలో రెండో దశ(క్రీ.శ.15-17) మధ్యకాలాన్ని స్వర్ణయుగంగా పేర్కొంటా రు. ఈ కాలంలో నరసింహ మెహతా, ఖాలనుడు, అఖో వంటి రచయి తలు గుజరాతీ భాషను సుసంపన్నం చేశారు. నరసింహ మెహతా రాధాకృష్ణ తత్వాన్ని గుజరాతీ భాషలో భక్తి పాటలుగా రూపొం దించారు.

7. మరాఠీ :

క్రీ.శ. 13వ శతాబ్దం ద్వితీయార్ధంలో మరాఠీ సాహిత్యం ఆవిర్భవిం చింది. గోరకనాథుడు ప్రారంభించిన (నాథ్ శాఖ) అనుచరులు మరాఠీ భాషలో భక్తి రచనలు చేశారు. 'వివేకసింధు' అనే గ్రంథాన్ని 'ముకుందరాజు' రాశాడు. 'మహానుభావశాఖ'కు చెందిన భక్తి కవులు మరాఠీ పద్య-గద్య రచనలు అభివృద్ధి చేశారు. ఉదాహరణకు 'లలిత చరిత్ర', 'సిద్ధాంత సూత్రపట్ట' వంటి రచనలు వచ్చాయి. మరాఠా భక్తి ఉద్యమకారులైన జ్ఞాన దేవుడు 'జ్ఞానేశ్వరీ', 'అమృతానుభవ' అనే పవిత్ర గ్రంథాలను మరాఠీ భాషలో రాశాడు. ఏకనాథుడు, తుకారాం 'అభంగాలు' రాశారు. పండరీపుర పాండురంగని కీర్తిస్తూ తుకారాం రచించిన కీర్తనలనే 'అభంగాలు' అని అంటారు. వీరిద్దరే కాకుండా.. శివాజీ మత గురువు సమర్థ రామదాసు 'దాసబోధ' గ్రంథాన్ని మరాఠీ భాషలో రాశాడు. మరాఠా వీరులు యుద్ధ సమయాల్లో కనపరిచే సమరోత్సా హాన్ని, వేగాన్ని వర్ణించే దేశభక్తి ప్రపూరిత 'పోవదాలు' (povadas), శృంగారాన్ని అభివర్ణించే 'లావణీలు' (Lavanis) లకు మరాఠీ సాహిత్యంలో విశిష్ట స్థానం ఉంది.

8. తమిళం :

తమిళ వైష్ణవ భక్తులు 'ఆళ్వార్లు'. భక్తి మార్గంలో వైష్ణవ మతాన్ని ప్రచారం చేశారు. ఆళ్వార్లు 'ప్రబంధాలు' అనే రచనలు చేశారు. ఆళ్వార్లు 12 మంది. వారిలో తిరుమంగై తొందరడిపొడి, నమ్మాళ్వార్, ఆండాళ్ మొదలైనవారు ప్రముఖులు. ప్రబంధాలలో 'సలాయిరం' ప్రసిద్ధి పొందింది. ఇందులో ఆండాళ్, నమ్మాళ్వార్ వంటి 12 మంది ఆళ్వారులు రాసిన గేయాలు లభిస్తాయి. 'నాయనార్లు' శైవ సన్యాసు లు. శైవమతంలో భక్తి ప్రధానమైన రచనలు చేశారు. వీరి రచనలను 'ధేవారాలు' అని పిలుస్తారు. నాయనార్లు 63మంది. వారిలో అప్పార్, తిరుజ్ఞాన సంబంధార్, సుందరమూర్తి, మాణిక్యవా చకరీ వంటివారు ప్రముఖులు. నాయనార్లు రచనలను 'తిరుమరై' అని కూడా పిలుస్తారు. చోళుల కాలంలో 'రామ నాటకం' పేరుతో 'కంబన్' రామాయణాన్ని రాశాడు. చోళుల కాలంలో 'పెరియపురాణం' లేక 'తిరుతొండార్ పురాణం' గ్రంథాన్ని 'సెక్కిలార్' అనే కవి రాశాడు. 63 మంది నాయనార్ల జీవిత చరిత్రలను 'పెరియపురాణం' వివరిస్తుంది. క్రీ.శ. 15వ శతాబ్దంలో పుగలేందుడు 'నలవెన్‌బా' అనే గ్రంథాన్ని తమిళ భాషలో సంకలనం చేశాడు.

9. తెలుగు :

తెలుగులో కవిత్రయంగా పేరొందిన నన్నయ్య(11వ శతాబ్దం), తిక్కన(13వ శతాబ్దం), ఎర్రాప్రగడ(13, 14వ శతాబ్దం)లు సంస్కృత మహాభారతాన్ని తెలుగులోకి అనువదించారు. నన్నయ్య 'ఆంధ్రశబ్ద చింతామణి', తిక్కన 'నిర్వచనోత్తర రామాయణం' గ్రంథాలు రచిం చారు. వేములవాడ భీమకవి 'భీమేశ్వర పురాణం', నన్నెచోడుడు 'కుమారసంభవం', పాల్కురికి సోమనాథుడు 'బసవపురాణం', శ్రీనాథుని 'శృంగారనైషధం', 'శివ రాత్రి మహాత్యం', 'కాశీఖండం', క్రీ.శ. 14-15 శతాబ్దాల మధ్య కాలంలో రాసి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. క్రీ.శ.15వ శతాబ్దంలో బమ్మెర పోతనామాత్యు డు భాగవతాన్ని, 'వీరభద్ర విజయం' అనే గ్రంథాన్ని రచించాడు. వేమన రాసిన 'వేమనశతకం' గొప్ప కీర్తిని గడించింది. శ్రీకృష్ణదేవరా యల కాలంలో అష్టదిగ్గజాల రచనలు, మొల్ల రచించిన 'మొల్ల రామా యణం' తెలుగు సాహిత్యాన్ని పరిపుష్టం చేశాయి.

10. కన్నడ :

ఈ భాషలో మొదటి రచన రాష్ట్రకూట రాజు మొదటి అమోఘ వర్షుడు రాసిన 'కవిరాజమార్గం'. 'రత్నత్రయంగా' పేరొందిన పంపడు (క్రీ.శ. 9వ శతాబ్దం), పొన్నడు (10వ శతాబ్దం), రణ్ణడు (10వ శతాబ్దం) కన్నడ సాహిత్యాన్ని వృద్ధి చేశారు. పంపడు 'ఆదిపురాణం', 'పంపభా రతం', పొన్నడు 'శాంతిపురాణం', రణ్ణడు 'అజితనాథ పురాణం', 'గధాయుధ' వంటి రచనలు చేశారు. కన్నడ వాల్మీకిగా పేర్కొనే నర హరి పండితుడు రాసిన 'తరవి రామాయణం', విరూపాక్ష పండితుడు రాసిన 'చెన్నబసవ పురాణం' (16వ శతాబ్దం) వంటి రచనలు కన్నడ భాషాభివృద్ధికి తోడ్పడ్డాయి.

11. మళయాళం :

క్రీ.శ. 14వ శతాబ్దానికి చెందిన 'ఉన్నునీలి సందేశం' అనే గ్రంథాన్ని ఒక అజ్ఞాత కవి రచించాడు. మళయాళ భాషలో దీన్ని మొదటి రచన గా పేర్కొంటారు. మళయాళ భాషలో గొప్ప పేరుగాంచిన 'రామా నుజ ఎల్లుత్తోఖన్', 'హరినామ కీర్తనం', 'భాగవతం కిలిప్పట్టు' అనే గొప్ప రచనలు చేశాడు. ఈ విధంగా... మధ్యయుగ భారతదేశ చరిత్ర లో అనేకమంది భక్తి ఉద్యమ కవులు ప్రాంతీయ భాషలో రచనలు చేసి

సాహిత్యా భివృద్ధికి మార్గదర్శకులయ్యారు. తమ రచనల్లోని భావాలు పామరులకు సైతం అర్థమయ్యేలా సులభమైన కవితా రీతులతో ప్రచారం చేశారు. దీనివల్ల భావ సంపద విస్తృతమైంది. భారతీయ మతాలోచనలకు, సామాజిక సంస్కరణలకు, ప్రాంతీయ భాషల అభివృద్ధికి భక్తి ఉద్యమం మార్గదర్శకమై, తర్వాత కాలంలో భారతీయ సామాజిక, రాజకీయ రంగంలో అనేక మార్పులకు దోహదపడింది.

- గుజరాతీ సాహిత్యానికి సంబంధించి క్రీ.శ. 15-17 కాలాన్ని స్వర్ణయుగంగా పేర్కొంటారు. ఈ కాలంలో నరసింహ మెహ తా, ఖాలనుడు, అఖోలు గొప్ప రచనలు చేసి గుజరాతీ భాషను సుసంపన్నం చేశారు.
- తమిళ దేశంలో వైష్ణవ భక్తుల్ని 'ఆళ్వార్లు', శైవ సన్యాసుల్ని 'నాయనార్లు' అంటారు.
- తెలుగు సాహిత్యంలో నన్నయ 'ఆంధ్ర శబ్ద చింతామణి', తిక్కన 'నిర్వచనోత్తర రామాయణం', వేములవాడ భీమకవి 'భీమేశ్వర పురాణం', నన్నెచోడుడు 'కుమార సంభవం' పాల్కురికి సోమనాథుడు 'బసవ పురాణం', శ్రీనాథుడు 'శృంగార నైషధం' తొలి నాళ్లలో వచ్చిన గొప్ప రచనలు.